క్లుప్తంగా

16న అమరజీవి విగ్రహావిష్కరణ

బనగానపల్లె: పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహాన్ని ఈ నెల 16న ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవాధ్యక్షుడు పసుపల సుబ్బసత్యనారాయణ, అధ్యక్షుడు కె.శివచంద్రయ్య శుక్రవారం తెలిపారు. విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరవుతున్నారన్నారు. ఉదయం 7 గంటలకు స్థానిక వాసవీ భవనం నుంచి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో కలిసి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అమరజీవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని, తదనంతరం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. నూతన విగ్రహం ఏర్పాటుకు నూకల వెంకట సుబ్బయ్య, నూకల విజయకుమార్, నూకల కిరణ్‌కుమార్, నల్లగట్ల వెంకటేశ్వర్లు సహకారం అందించగా, విగ్రహం చుట్టూ మెట్ల ఏర్పాటుకు కె.శివచంద్రయ్య సహకారం అందించారన్నారు.

నేడు రోడ్డును ప్రారంభించనున్న మంత్రి బుగ్గన

బేతంచెర్ల: కర్నూలు ప్రధాన రహదారిలోని సీతారామాపురం మెట్ట నుంచి గ్రామంలోకి రూ.2.80 కోట్లతో పూర్తయిన డబుల్ రోడ్డును ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం ప్రారంభిస్తారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, గ్రామ సర్పంచ్ వేణుగోపాలు రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 9గంటలకు డబుల్ రహదారి ప్రారంభించి గ్రామస్తులు, నాయకులతో కలిసి గ్రామంలోకి మంత్రి బుగ్గన పాదయాత్ర నిర్వహిస్తారన్నారు. గ్రామస్తులు, వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

మజ్జిగ పంపిణీ కేంద్రం ఏర్పాటు

కోవెలకుంట్ల: వేసవి నేపథ్యంలో పట్టణంలోని స్టేట్‌బ్యాంక్ రోడ్‌లో శుక్రవారం ఉచిత మజ్జిగ పంపిణీ చేసేందుకు కేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక ఎల్‌ఐసీ ఏజెంట్ విజయ్‌శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని ఎల్‌ఐసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శేషారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు మాజీ అధ్యక్షుడు మాఘం సురేంద్ర గుప్త, ప్రజా సంఘాల నాయకులు వెంకటసుబ్బయ్య, విక్కీ, రాజేష్, వడ్డె సుబ్బరాయుడు, చర్చిఫాదర్ యోహాన్ పాల్గొన్నారు.

విద్యుత్ తీగల్లో మంటలు

డోన్ టౌన్: పట్టణంలోని ప్రధాన స్టేట్ బ్యాంక్ ప్రక్క వీధిలోని విద్యుత్ తీగల్లో మంటల చెలరేగాయి. గమనించిన స్థానికులు విద్యుత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. కాలిపోయిన వైర్ల స్థానంలో సిబ్బంది కొత్తవి ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. సకాలంలో అధికారులు స్పందించడంతో ప్రమాదం తప్పిందని కాలనీ వాసులు తెలిపారు.


అలీఖాన్‌ను ఇఫ్తార్‌విందుకు ఆహ్వానించిన కాటసాని



అలీఖాన్‌కు ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పట్టణంలోని 27 మసీదుల వద్ద ముస్లింలకు ప్రతియేటా నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఈ నెల 16 ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి ముస్లిం పెద్దలకు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం దొరకొటలోని ఖిల్లా మసీదులో నవాబు వంశీయుడు మీర్‌ఫజల్ అలీఖాన్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కలిసి ఇఫ్తార్‌విందుకు ఆహ్వానించారు. అలాగే మసిదులోని పేస్‌మాం, మౌజన్‌లకు ఎమ్మెల్యే దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి ముస్లిం సోదరుడు ఇఫ్తార్ విందు ఆతిథ్యాన్ని స్వీకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, ఎవరెస్టుబాబు, సజ్జాద్,అబ్దుల్‌ఖైర్, మహబూబ్‌వలి, రహీమాన్, ఖానీక్,ఆంజాద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

అవుకు: రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా బాధ్యతగా పరిష్కరిస్తానని వైఎస్సార్‌సీపీ నేత చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక చల్లా కార్యాలయంలో శుక్రవారం చల్లా విఘ్నేశ్వర్ రెడ్డిని రైతులు కలిసి సమస్యలు విన్నవించారు. కోవెలకుంట్ల బ్రిడ్జి వద్ద ఉన్న పొలాలకు ఏర్పాటు చేసుకున్న నీటి మోటార్‌ల వైర్లను దుండగులు దొంగలిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన చల్లా పోలీసులతో మాట్లాడి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. జామియా మసీదులో ప్రార్థనల అనంతరం దీక్షలు విరమించిన ముస్లింలకు స్వయంగా విందు వడ్డించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, చల్లా ప్రణవ్‌నాథ్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ : అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక స్వగృహంలో శుక్రవారం అంబేడ్కర్ చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అట్టడుగు, అణగారిన వర్గాల వారు హక్కులు అనుభవిస్తున్నారంటే అంబేడ్కర్ కృషి ఫలితమేనన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్‌లు కొట్రికె హరికిషన్, జాకీర్‌హుసేన్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో ...

స్థానిక కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు కొట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, కౌన్సిలర్లు బద్దల సుబ్బలక్ష్మి, కళావతి, వెంకటేశ్వరమ్మ, సుమలత సురేష్, సుంకన్న, కోఆప్షన్ సభ్యులు పాత పేట రఫి, కుమ్మరి రాజు తదితరులు పూలమాలు వేసి నివాళులర్పించారు.

కోవెలకుంట్ల: బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మెట్ల సరళ, ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, ఈఓ బాలాంజనేయులు, పట్టణ శివారులోని గురుకుల పాఠశాలలో జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రహిమాన్, గ్రామ పంచాయతీ సర్కిల్ నాలుగు రోడ్ల కూడలిలో ప్రజా సంఘాల నాయకులు సుధాకర్, రంగమ్మ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాంనాథరెడ్డి, పట్టణంలోని జమ్మలమడుగు చౌరస్తాలో జైభీం మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల దేవరత్నం, రోటరీక్లబ్ అధ్యక్షుడు బాలాజీసింగ్, బీజేపీ కార్యాలయంలో నాయకుడు సీతారామయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

డోన్ టౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు డోన్ పట్టణంలో పండుగలా జరిగాయి. కుల, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఉద్యోగులు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై భీమ్ ఆర్గనైజేషన్ నాయకులు స్థానిక షాదిఖానాలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 80మంది రక్త దానం చేశారు.

కొలిమిగుండ్ల: స్థానిక ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో అంబేడ్కర్ జయంతిని ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ నిలువెత్తు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయలంలో ఎంపీడీఓ సుబ్బరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నాగేశ్వరరావు, వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు ఉలవల నరసింహుడు, హెచ్‌ఎం సుంకన్న, ప్రజా సంఘాల నాయకులు కుళ్లాయప్ప. థామస్, రాయప్ప, పుల్లయ్య,దస్తగిరి,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్ల :రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శేషారెడ్డి సీహెచ్‌సీ ఎదుట ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కుల సంఘాల ఆధ్వర్యంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎస్‌ఐ శివ శంకర్ నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మాల మహానాడు నాయకులు బొల్లి మద్దులేటి, మేకల నాగరాజు, రూబెన్, సుబ్బయ్య, మునిస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు తాలుక రాజయ్య , రామసుబ్బయ్య, సీపీఐ నాయకులు భార్గవ్, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు విజయనాగరాజు, నాయుడు, రాజేష్, హుసేన్ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మంత్రి స్వగృహంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బుగ్గన, నాయకులు



రక్తదానం చేస్తున్న దృశ్యం



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న చైర్మన్, కౌన్సిలర్లు

సంజామల(కోవెలకుంట్ల): ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నాగకుమార్, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని గిద్దలూరు పుస్తక నిక్షిప్త కేంద్రంలో నిర్వాహకుడు మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శి సురేష్, న్యాయవాది జీఎల్ నరసింహులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. అనంతరం అంబేడ్కర్ జీవిత చరిత్రపై ఉపన్యాస పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ప్యాపిలి : స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు సుందరం, ఆవుల నాగరాజు, వెంకట్ రాముడు, శివ, మధు శేఖర్, ఎరుకల సంఘం నాయకులు ఎరుకల కృష్ణమూర్తి తదితరులు పూలమాలలు వేసి నివాళుల్పించారు.

అవుకు: మండలంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్సీ కాలనీలో చల్లా శ్రీలక్ష్మీ, చల్లా కార్యాలయంలో చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అవుకు మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మందా గుర్రమ్మ, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డిలు, అంబేడ్కర్ కాలనీలో డిప్యూటీ తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల దేవరత్నం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు చల్లా విక్రాంత్ రెడ్డి, చల్లా చరణ్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు ఆవుల సుధాకర్ పాల్గొన్నారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లెరూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డు సర్కిల్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేడ్కర్ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం కల్పించారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి సుబ్బమ్మ, ముస్లిం షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, భానుముక్కల సహకారం సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కిశోర్‌కుమార్, సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సురేష్, వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రసాద్, కంబగిరి,వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

– యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సత్యప్రకాష్, దస్తగిరి, ప్రతాప్, డేవిడ్ నేహామియ్యా తదితరులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా మాలమహానాడు, సీపీఐ సంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళుర్పించారు. స్థానిక ప్రభుత్వ కమ్యూనిటి వైద్యశాలలోని రోగులకు మాలమహానాడు నాయకులు పండ్ల, బ్రెడ్లు పంపిణీ చేశారు.



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ మెట్ల సరళ, ఉద్యోగులు



అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మీ, నాయకులు



అంబేడ్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లెరూరల్: ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని పొదుపు భవనంలో శుక్రవారం గ్రామ పంచాయతీలో విధులు నిర్వహించే 90 మంది పారిశుద్ధ్య కార్మికులకు సుమారు రూ.2.38లక్షల దుస్తులను (యూనిఫాం) ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల కష్టానికి ఎంతవేతనం ఇచ్చినా తక్కువే అని, జిల్లా కలెక్టర్‌తో మాట్లా డి వారికి జీతం పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కరోనా కష్టకాలంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలను ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎంపీడీఓ శివరామయ్య మాట్లాడుతూ బనగానపల్లె మేజర్ గ్రా మ పంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక చేసేందుకు ఇటీవలనే కేంద్ర బృందం వచ్చి పట్టణాన్ని పరిశీలించిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మిసుబ్బమ్మ, పట్టణ సర్పంచ్ ఈసారి యల్లమ్మ, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, వార్డు సభ్యులు సురేష్, ప్రసాద్, రామసుబ్బారెడ్డి, రహీమాన్, దస్తగిరి తదతరులు పాల్గొన్నారు.



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

- ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ

కోవెలకుంట్ల: నాడు– నేడు కార్యక్రమం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో తొలి సిజేరియన్ ప్రసవం విజయవంతం కావడంతో శుక్రవారం సీహెచ్‌సీ డాక్టర్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆపరేషన్ నిర్వహించిన శ్వేతశాలిని, వెంకటలక్ష్మి, ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ అభినవ్‌రెడ్డిని చైర్‌పర్సన్‌తో పాటు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువనాయకుడు కర్రా తేజారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్‌పేరా శ్రీధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆసుపత్రిలో ఒక్క డాక్టర్ కూడా లేని పరిస్థితులు ఉన్నాయన్నారు. అప్పట్లో వైద్య సేవలందకపోవడంతో డాక్టర్లను నియమించాలని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చివేసిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, గడ్డం వరప్రసాదరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



డాక్టర్లను సత్కరిస్తున్న ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

డోన్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. మండలంలోని కమలాపురం గ్రామంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, సర్పంచ్ రేగటి అర్జున్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బొబ్బల శివరామిరెడ్డి, బుగ్గన జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మీ కుటుంబానికి వర్తించాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆయా కుటుంబాల యాజమాన్యాల అనుమతితో వారి ఇళ్లకు మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను అతికించారు. శ్రీరాములు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

25వ వార్డులో....

డోన్ పట్టణ పరిధిలోని 25వ వార్డులో కౌన్సిలర్ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. 31వ వార్డులో కౌన్సిలర్ ధారా హరినాథ్‌రెడ్డి, గృహసారథుల కన్వీనర్ డీలర్ కృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుపసాద్ ప్రజలకు వివరించారు.

చలువ పందిళ్లు ఏర్పాటు

బేతంచెర్ల: మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం పట్టణంలో చలువ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు తెలిపారు. పాత బస్టాండు సమీపాన, బనగానపల్లె రైల్వే గేటు వద్ద గేటు పడినప్పుడు ప్రయాణికులు, ద్విచక్రవాహన దారులు ఇబ్బందులు పడకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రధాన కూడలల్లో అవసరమైన చోట ప్రజలు సౌకర్యార్థం ఏర్పాటు చేస్తామని శుక్రవారం తెలిపారు.

98 డీఎస్సీ అభ్యర్థులకు పోస్టింగ్‌లు

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలానికి చెందిన 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు వివిధ పాఠశాలల్లో పోస్టింగ్‌లు ఇచ్చినట్లు ఎంఈఓ తిమ్మారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణానికి చెందిన నబీ ర సూల్‌ను కలుగొట్ల పాఠశాల, శ్రీనివాసులును గోనెగండ్ల, సుధాకర్‌ను సంజామల, జిలానీబాషాను కర్నూలు పాఠశాలల్లో నియమించినట్లు పేర్కొన్నారు. మరి కొంత మంది అభ్యర్థులకు ఇంకా స్థానాలు కేటాయించాల్సి ఉందన్నారు. వీరందరికీ త్వరలో ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

డీఎస్సీ అభ్యర్థులు విధుల్లో చేరిక

కొలిమిగుండ్ల: 1998 డీఎస్సీ క్వాలీఫై అభ్యర్థులు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధుల్లో చేరారు. కొలిమిగుండ్ల మండలానికి ఏడు మంది ఉపాధ్యాయులను నియమించారని ఎంఈఓ జిలానీ బాషా శుక్రవారం తెలిపారు. అంకిరెడ్డిపల్లె ఎస్సీ ప్రాథమిక పాఠశాలకు కృష్ణారెడ్డి, మెయిన్ పాఠశాలకు ససల్లాఖాన్, తుమ్మలపెంట ఎస్సీ ప్రాథమిక పాఠశాలకు సుధాకర్‌రెడ్డి, తుమ్మలపెంట ఎంపీయూపీ పాఠశాలకు వెంకటేశ్వరరెడ్డి, క్రిష్ణయ్య, కనకాద్రిపల్లె మెయిన్ ప్రాథమిక పాఠశాలకు శంకర్ రెడ్డి, కోర్నపల్లె ప్రాథమిక పాఠశాలకు మునిరామకృష్ణను నియమించడంతో విధుల్లో చేరారని ఎంఈఓ తెలిపారు.

గుండె పోటుతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని కనకాద్రిపల్లెకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కంబగిరి(40) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. మృతుడు కంబగిరి తన సొంత ట్రాక్టర్‌లో గోదరాళ్లను అనంతపురం జిల్లా తాడిపత్రికి తీసుకెళ్లి అమ్మేవాడు. రోజు మాదిరిగానే మధ్యాహ్న సమయంలో రాళ్లను తీసుకొని బయలు దేరాడు. బుగ్గ దాటిన తర్వాత కంకర ఫ్యాక్టరీ వద్దకు చేరుకోగానే ఛాతీలో నొప్పితో స్టీరింగ్ పైనే కుప్పకూలిపోయాడు. ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు పక్కనున్న పొలాల్లోకి వెళ్లడంతో ట్రాలీ బోల్తా పడింది. రోడ్డుపై వెళ్లే వ్యక్తులు గమనించి చూసే సరికి అప్పటికే మృతి చెందాడు. కంబగిరికి భార్య, ఇద్దరు సంతానం. మృతుడు వైఎస్సార్‌సీపీలో చురుకైన కార్యకర్త. విషయం తెలుసుకున్న పార్టీ నాయకుడు సూరపురెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నలుగురిపై కేసు నమోదు

సంజామల(కోవెలకుంట్ల): సంజామల మండలం ఆల్వకొండ ఎస్సీ కాలనీలో రస్తా విషయంలో ఇరు వర్గాలు ఘర్షణ పడ్డాయి. శుక్రవారం ఎస్‌ఐ ప్రతాప్ అందించిన సమాచారం మేరకు. ఇంటి వద్ద రస్తా వ్యవహారంలో కాలనీకి చెందిన సురేంద్ర, ఏసుదాసు, భారతి, చిన్నబాబు, మరో వ్యక్తి గొడవ పడ్డారు. వాగ్వాదం తారాస్థాయికి చేరుకుని నలుగురు వ్యక్తులు సురేంద్రపై కట్టెలతో దాడి చేయడంతో గాయపడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

అల్లా బకాష్ వలీ ఉరుసు ప్రారంభం

బేతంచెర్ల: పట్టణంలోని డ్రైవర్స్‌కాలనీల్లో వెలసిన అల్లా బకాష్ వలీ ఉరుసు ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రాత్రి గంధం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లింగమూర్తి, ఖాజ హుస్సేన్ తెలిపారు. దర్గా సందర్శనకు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న మంత్రి



రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న బుగ్గన

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్యాపిలి: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదర్శంగా పాలన కొనసాగిస్తున్నారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారలకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో 98 శాతం హామీలు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం రైతు భరోసా, అమ్మ ఒడి, చేయూత వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు కూడా కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాలన ప్రజల వద్దకు చేరాలన్న ఉద్దేశ్యంతోనే సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. సిఫారసులకు చోటు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ప్రభుత్వానికి అండగా ఉండాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో స్టేట్ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, ప్యాపిలి ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్‌రెడ్డి, రాచర్ల సర్పంచ్ ఆశియా బేగం, తహసీల్దార్ చంద్రశేఖర వర్మ, ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు దిలీప్ చక్రవర్తి, బోరెడ్డి రాము, దివాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంబగిరి స్వామి రోడ్డు ప్రారంభించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్యాపిలి/అవుకు: మండల పరిధిలో రాచర్ల గ్రామం నుంచి కంబగిరి స్వామి ఆలయం వరకు రూ.3.5 కోట్లతో నిర్మించిన రోడ్డును మంత్రి బుగ్గన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ రహదారులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రహదారులు బాగుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం మంత్రి రాచర్ల నుంచి కంబగిరి స్వామి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. శ్రీ లక్ష్మీ కంబగిరి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ.2కోట్లతో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చల్లా సర్వ ప్రకాశ్ రెడ్డి, అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు చల్లా విజభాస్కర్ రెడ్డిలతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ పురాతన ఆలయాలు మరుగున పడిపోకూడదని రాష్ట్రం దృఢ సంకల్పంతో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం నడుంబిగిందచిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ప్యాపిలి జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్ కంట్రాక్టర్‌పై కేసు నమోదు

డోన్ టౌన్: సబ్ కాంట్రాక్టరు వేణుమాధవ్‌రెడ్డిపై దొంగతనం కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు శరత్ కుమార్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం పట్టణం ద్వారకా నగర్‌కు చెందిన జీబీఆర్ కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టరు జనార్దన్‌రెడ్డి పట్టణంలోని వైఎస్ నగర్‌లో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కంట్రాక్టు పనులు తీసుకున్నాడు. ఈయన హైదరాబాద్ కూకుట్‌పల్లికి చెందిన మేకల వేణుమాధవ్‌రెడ్డికి సబ్ కాంట్రాక్టు ఇచ్చారు. అయితే ఈనెల 7వ తేదీన బిల్లు చెల్లింపు విషయంలో తలెత్తిన వివాదం కారణంగా 8వ తేదీ రాత్రి జనార్దన్‌రెడ్డికి తెలియకుండా రు.24,21,025 లక్షల విలు చేసే ఇనుప కడ్డీలను తరలించారు. జనార్దన్‌రెడ్డి మేరకు వేణుమాధవ్‌రెడ్డిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

కలెక్షన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

కొలిమిగుండ్ల: ఉద్యాన రైతులకు కలెక్షన్ సెంటర్లు చాలా ఉపయోగపడుతాయని, సద్వినియోగం చేసుకోవాలని సూక్ష్మ నీటి పారుదల శాఖ పీడీ ఉమాదేవి సూచించారు. శుక్రవారం కొలిమిగుండ్లలో రూ.15లక్షలతో నిర్మించిన కలెక్షన్ సెంటర్‌ను జిల్లా ఉద్యానశాకాధికారి నాగరాజు, మండల ఉద్యానశాఖాధికారి ధరణితో కలిసి తనిఖీ చేశారు. ఉద్యాన పంటలను గ్రేడింగ్ చేసుకునేందుకు ఏర్పాటు చేసిన ట్రేలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ తదితర వస్తువులను పరిశీలించారు. రైతులు పండించిన ఉద్యాన పంట ఉత్పత్తులు ఇక్కడే గ్రేడింగ్, ప్యాకింగ్ చేసుకొని క్రయవిక్రయాలు చేసుకోవచ్చని సూచించారు. ఇక్కడే నిల్వ చేసుకొని గిట్టుబాటు ధర వచ్చిన సమయంలో అమ్ముకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఇంజినీర్ సుధాకర్, ఎఫ్‌పీఓ అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి, వైకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం

బనగానపల్లెరూరల్: అగ్ని ప్రమాదాలు, విపత్తుల సమయంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ తెలిపారు. స్థానిక కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలు ఫైర్ ఆఫీసర్ నరసింహులు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. విధుల నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బంది కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ ఈశ్వర్ నాయక్, ఫైర్‌మెన్స్ కాశీశ్వరుడు, హరిబాబు, రాజశేఖర్, రాజగోపాల్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.